GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 326 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం 04.06.2025 | పేజీలు : 3

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జిఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.

వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX

టి-మీడియా

సామాజికం ... ప్రజల పక్షం...

epaper,www.tmedia.net.in YouTube facebook

బియ్యం ఉత్పత్తిలో... తెలంగాణ నెంబర్ వన్

TELANGANA RISING

- దేశంలో అత్యధిక బియ్యం ఉత్పత్తి
- ప్రకృతి అనుకూలత, ప్రభుత్వ విధానాలే కారణం

టి మీడియా, జూన్ 3హైదరాబాద్ బ్యూరో:

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్న వేళ తెలంగాణ రాష్ట్రం ధాన్యం దిగుబడిలో అద్భుత ప్రగతిని సాధించింది. దేశ ప్రజల ఆకలి తీర్చే మహా కార్యంలో పెద్దన్న పాత్ర పోషించే రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది. 2024-25లో దేశంలోనే అత్యధికంగా బియ్యం పండిస్తున్న రాష్ట్రంగా అగ్రస్థానంలో నిలిచిందని రాష్ట్ర అర్థ, గణాంక శాఖ తెలిపింది. కేవలం బియ్యం ఒకటే కాకుండా పలు ఇతర పంటల దిగుబడులు సైతం పెరిగినట్లు వివరించింది. దేశంలోని అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర్‌ప్రదేశ్ కూడా తెలంగాణ తర్వాతే నిలిచింది. వాతావరణ అనుకూలత, ప్రభుత్వ సానుకూల విధానాలతో తెలంగాణ ఈ ఘనతను సాధించింది. 183.57లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి : అత్యంత సవాళ్లతో కూడుకున్న రంగం వ్యవసాయం. దుక్కి దున్నడం మొదలు వాతావరణం అనుకూలించి పండిన పంట మార్కెట్‌కు చేరి గిట్టుబాటు ధర దక్కే వరకు సాగులో అడుగడుగునా సమస్యలే. అయితే 2024-25 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం ఈ సవాళ్లలో అనేకం అధిగమించింది. రికార్డు స్థాయి బియ్యం ఉత్పత్తితో దేశంలోనే ముందు వరుసలో నిలిచింది. రాష్ట్ర అర్థ, గణాంక శాఖ ఈ విషయాన్ని వెల్లడించింది. తెలంగాణ 2024-25లో 183.57లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి చేసింది. 2023-24లో అది 168.75లక్షల టన్నులు మాత్రమే. దేశంలోనే అత్యధిక బియ్యం పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని రాష్ట్ర ప్రభుత్వానికి అర్థ, గణాంక శాఖ తెలిపింది. తెలంగాణ తర్వాత వరుసగా ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, పంజాబ్ ఉన్నాయి. వాతావరణం అనుకూలించడం, ప్రభుత్వ సానుకూల విధానాలతో రాష్ట్రంలో రికార్డు స్థాయిలో పంటల సాగు విస్తీర్ణం, దిగుబడులు పెరిగాయని ఈ శాఖ తాజాగా విడుదల చేసిన అంచనాల్లో వెల్లడించింది. బియ్యం ఒక్కటే కాకుండా పలు ఇతర పంటల దిగుబడి సైతం అంతకు ముందుతో పోలిస్తే గణనీయంగా పెరిగినట్లు వివరించింది. తెలంగాణ చరిత్రలోనే అత్యధికం : తెలంగాణలో సాధారణ సాగు విస్తీర్ణానికి మించి వరి పంట వేయడంతో దిగుబడులు వెల్లువెత్తాయి. ఉదాహరణకు గత యాసంగి సీజన్‌లో వరి సాధారణ సాగు విస్తీర్ణం 16లక్షల హెక్టార్లు కాగా, గత ఏడాది ఏకంగా 24.04లక్షల హెక్టార్లలో సాగయింది. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు 29లక్షల వ్యవసాయ బోర్లకు కరెంటు కనెక్షన్లు తీసుకున్నారు. వీటికి నిరంతరాయ ఉచిత కరెంటు సరఫరాతో రైతులు వరి సాగుకే మొగ్గుచూపారు. ఫలితంగా తెలంగాణ చరిత్రలోనే అత్యధికంగా 2025 మార్చి 20న 17,162 మెగావాట్ల కరెంటు డిమాండు నమోదైనట్లు విద్యుత్ పంపిణీ సంస్థలు తెలిపాయి. గత ఏడాది ఖరీఫ్, యాసంగిలో కలిపి మొత్తం 275లక్షల టన్నులకు పైగా ధాన్యం ఉత్పత్తి వచ్చింది. దీని నుంచి 183 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి అయినట్లు నివేదిక తెలిపింది. అర్థ, గణాంక శాఖ వెల్లడి : ప్రతి సంవత్సరం రెండు సీజన్లలో సాగు, దిగుబడులపై పంటకోత ప్రయోగాల ద్వారా శాఖ అంచనాలు వేసి నాలుగు సార్లు నివేదిక పంపుతుంది. తాజాగా ముందస్తు అంచనాల నివేదికను పంపింది. దీని ప్రకారం తెలంగాణలో గత ఏడాది మొత్తం 224లక్షల టన్నుల ఆహార ధాన్యాలు పండినట్లు కేంద్రం ప్రకటించింది. బియ్యం, పప్పు, తృణధాన్యాల దిగుబడులను మాత్రమే కేంద్రం ఆహార ధాన్యాల కింద చూపుతుంది. వరి దిగుబడులను పరిగణనలోకి తీసుకోదు. తృణ, చిరుధాన్యాలు కలిపి తెలంగాణలో 37.19లక్షల టన్నులు, కందులు 1.99లక్షల టన్నులు, శనగ 1.10లక్షల టన్నులు, మినుములు 43,570టన్నులు, పెసలు 24,170టన్నులు, నూనె గింజలు 5.50లక్షల టన్నులు పండినట్లు అర్థ, గణాంక శాఖ వెల్లడించింది.

రైతులకు అనేక సవాళ్లు

తెలంగాణలో బియ్యం సహా ఇతర పంటల దిగుబడి పెరగడం సంతోషించదగ్గ విషయమే అయినా ఆ ఫలాలు రైతులకు అంతంత మాత్రంగానే అందుతున్నాయి. ప్రధానంగా ప్రకృతి విపత్తులు రైతులకు అపార నష్టం మిగులుస్తున్నాయి. ఇటీవల వేసవిలో కురిసిన అకాల వర్షాలు ఇందుకు ఉదాహరణ. మార్కెట్లు, కళ్లాల్లో ఆరబెట్టిన ధాన్యం అకాల వర్షాలకు తడిచిపోయింది. ఇక ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పలు చోట్ల కాంటాలు వేసే సమయంలో రైతుల కష్టాన్ని నిర్వాహకులు దోచుకుంటున్నారు. ఒక్కో కేంద్రం వద్ద ఒక్కో నిబంధనను అమలు చేస్తూ అధికంగా తూకం పెడుతున్నారు. ఇక రైతులకు గిట్టుబాటు ధర అందేది చివరి వరకు తెలియని పరిస్థితి. ఇలా దుక్కి దున్నడం మొదలు పంటను విక్రయించే వరకు రైతులకు అనేక సవాళ్లు ఎదురవుతున్నాయి. ఈ కష్టాలన్నీ తీరిస్తే రైతుల కళ్లలో అంతకు మించిన ఆనందం ఉండదు.

పెంచుకుంటూ వస్తోన్న తెలంగాణ

ఆహార ధాన్యాల ఉత్పత్తులు, ఉత్పాదకతలు ఆహార భద్రతకు అత్యంత కీలకం. అయితే బియ్యం దిగుబడిలో దేశంలోనే అగ్రగామిగా నిలవడం సహా, ఇతర పంటల ఉత్పత్తిని గణనీయంగా పెంచుకోవడం ద్వారా తెలంగాణ రాష్ట్రం దేశ ఆహార భద్రతకు అండగా నిలవనుంది. అయితే తెలంగాణ ఈ ప్రగతిని ఒక్క రోజులోనే సాధించలేదు. అడ్డంకులను క్రమక్రమంగా అధిగమిస్తూ పంట ఉత్పత్తుల దిగుబడిని పెంచుకుంటూ వస్తోంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత 2014-15 ఖరీఫ్ సీజన్ నాటికి ఆహార ధాన్యాల ఉత్పత్తి 44.30లక్షల టన్నులు. ఇది క్రమంగా పెరుగుతూ వచ్చింది. 2024-25 నాటికి ఒక్క మొక్కజొన్న దిగుబడి 34లక్షల 13వేల టన్నులు కాగా, వేరుసెనగ 2లక్షల 29వేల టన్నులకు చేరింది. ఇదే సీజన్‌లో సోయా దిగుబడి 2లక్షల 90వేల టన్నులకు చేరింది. వాతావరణ ప్రతికూలతలు, ఇతర సమస్యలను అధిగమించి తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ దిగుబడులను పెంచుకుంటూ వస్తోంది.

వ్యవసాయం ప్రధాన ఆర్థిక వ్యవస్థ

తెలంగాణ రాష్ట్రంలో 55శాతం మందికి పైగా జీవనోపాధి వ్యవసాయం, వ్యవసాయ ఆధార కార్యకలాపాలు. రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి, ఆదాయం పెరుగుదల చాలా కీలకమైన అవసరాలు. ఎందుకంటే వ్యవసాయ, వ్యవసాయేతర కార్మికుల ఉపాధి పెరుగుదల ప్రధానంగా ఆహార ధాన్యాల ఉత్పత్తుల్లో పెరుగుదల, ఆహార, ఆదాయ భద్రత పెంపుపై ఆధారపడి ఉంటుంది. ఈ దిశగా వ్యవసాయం ప్రధాన ఆర్థిక వ్యవస్థగా ఇటీవల కాలంలో తెలంగాణ నిర్మాణాత్మకంగా గణనీయమైన ప్రగతిని సాధించింది. రాష్ట్రంలో ఎక్కువగా వరి, జొన్నలు, కందులు, పెసలు, మొక్కజొన్నలు పండిస్తారు. వీటితో పాటు పత్తి, మిరప, పసుపు కొమ్ములు, వేరుసెనగ, సోయాబీన్, పామాయిల్, కూరగాయలు లాంటివి సాగు చేస్తారు. కేవలం తెలంగాణ రాష్ట్రం 183.57 లక్షల టన్నుల బియ్యాన్ని ఈ సంవత్సరం పండించారు. ఇది మనందరం గర్వపడాల్సిన విషయం. రైతులు సన్నరకం పడిస్తే మార్కెట్ సమస్య ఉండదు. మార్కెట్ మీ దగ్గరకు వస్తుంది."- ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్శిటి ఉపకులపతి

అంతర పంటల సాగు

తెలంగాణలో బియ్యం సహా ఇతర పంటల దిగుబడి పెరిగినా అంతర పంటల సాగు ఆశించినట్లు లేదని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ అధ్యయనంలో తేలింది. 2023-24 సంవత్సరానికి సంబంధించిన అధ్యయన నివేదికను ఆ శాఖ విడుదల చేసింది. ప్రధాన పంటలపై రైతులకు మక్కువ, మిశ్రమ పంటలపై ఆసక్తి లేకపోవడం, వాటి విషయంలో ప్రభుత్వ పరంగా ఆశించిన ప్రోత్సాహం లేకపోవడం వంటివి దీనికి కారణాలుగా పేర్కొంది. ఈ మేరకు అంతర పంటల సాగులో తెలంగాణ దేశంలో 12వ స్థానంలో నిలిచింది. ఈ విషయంలో పశ్చిమ బెంగాల్ మొదటి స్థానంలో ఉంది. నివేదికలోని అంశాల ప్రకారం ఒకే వ్యవసాయ క్షేత్రంలో ఏక కాలంలో రెండు లేదా అంతకంటే ఎక్కువ పంటలను పండించే అంతర పంటల సాగు దేశంలో ఏటా విస్తరిస్తోంది. ప్రధాన పంటల మధ్య స్వల్పకాలిక పంటలను వేస్తున్నారు. కూరగాయలు, పండ్ల తోటల్లోనూ అంతర పంటలు సాగవుతున్నాయి. ఏపీలో కొబ్బరి తోటల్లో కోకో, అరటి, కంద, పసుపు, జామ, బెండ, మిరప, ఆకు కూరలతో పాటు పూలను అంతర పంటగా సాగు చేస్తున్నారు.

1.29లక్షల ఎకరాల్లోనే సాగు

తెలంగాణలో పత్తిలో మొక్కలు దూరంగా పెట్టి అంతర పంటలు సాగు చేసే వీలున్నా రైతులు మొగ్గుచూపడం లేదు. మొక్కజొన్న పొలాల్లోనూ అంతర పంటలు వేయడం లేదు. వేరుసెనగలో 10శాతం అంతర పంట వేస్తున్నారు. కూరగాయల సాగులో అంతర పంటల విధానం కొనసాగుతోంది. ఆయిల్‌పామ్‌లో అంతర పంటలకు అవకాశం ఉన్నా రాష్ట్రంలో అది 1.29లక్షల ఎకరాల్లోనే సాగవుతోంది. రాష్ట్రంలో అంతర పంటల సాగు పెరగాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. పత్తిలో పెసర, మినుములు, బెండ, సోయా చిక్కుడు, అలసంద వంటి పంటలు సాగు చేసుకోవచ్చు. వేరుసెనగ, ఆముదం, జొన్న, పెసర, మినుముల్లో అంతర పంటగా కంది సాగుకు అనుకూలం. అంతర పంటల ద్వారా అధికాదాయం పొందడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. కూరగాయలు, ఆకుకూరలను పండించడం ద్వారా ఎక్కువ ఆదాయం పొందవచ్చని అంటున్నారు. ఎరువులు, పురుగుల మందులు వాడే అవకాశం తక్కువ ఉండడంతో ఖర్చు తక్కువగా ఉంటుంది. ఒక పంట దెబ్బతిన్నా, మరో పంట ద్వారా ఆదాయం పొందవచ్చు.

85 శాతం ఉద్యోగాలు స్థానికులకే

- భాష, స్థానికతపై కేంద్రం కీలక నిర్ణయం
- రెగ్యులరేషన్ 2025 విడుదల

టి మీడియా, జూన్ 3,ఢిల్లీ బ్యూరో :

కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్‌లో నివసిస్తున్న ప్రజల భాష, సంస్కృతి, రాజ్యాంగ పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారి స్థానికత, రిజర్వేషన్ల అంశంపై కొత్త నిబంధనలతో అధికారిక ప్రకటన చేసింది. ఈ మేరకు లద్దాఖ్ రిజర్వేషన్ (సవరణ) రెగ్యులరేషన్ 2025 విడుదల చేసింది కేంద్ర హోం శాఖ. 85 శాతం ఉద్యోగాలను స్థానికులకే ఇవ్వాలని నిర్ణయించింది.

తక్షణమే అమల్లోకి

15 ఏళ్లకు మించి ఆ ప్రాంతంలో నివసిస్తున్నవారు, కనీసం 7 ఏళ్లపాటు అక్కడ చదువుకొని 10 లేదా 12వ తరగతి పరీక్షలకు హాజరైనవారిని స్థానికులుగా గుర్తించాలని వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు, అఖిల భారత సర్వీస్ ఆఫీసర్లు, కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థలు, ప్రభుత్వ రంగ బ్యాంకుల అధికారులు, కేంద్ర ఆధీనంలో నడిచే విద్యాసంస్థల ఉద్యోగులు 10 ఏళ్ల పాటు నివసిస్తే లద్దాఖ్ స్థానికత లభిస్తుందని చెప్పింది. అంతేకాకుండా లద్దాఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌లో మూడులో ఒక వంతు సీట్లు మహిళలకే కేటాయించనున్నట్లు స్పష్టం చేసింది. తక్షణమే ఈ ఉత్తర్వులు అమల్లోకి రానున్నట్లు ప్రకటించింది.

స్థానిక భాషల పరిరక్షణ కోసం

వీటితో పాటు లద్దాఖ్? అధికారిక భాష రెగ్యులేషన్? 2025ను మంగళవారం ప్రకటించింది కేంద్రం. స్థానిక లద్దాఖ్ భాషల పరిరక్షణే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. దీని ప్రకారం ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ, భోటీ, పుర్గీని అధికారిక భాషలుగా గుర్తించింది. ప్రభుత్వ కార్యక్రమాల కోసం ఇంగ్లీష్ భాషను ఉపయోగించుకోవచ్చని చెప్పింది. స్థానిక భాషల పరిరక్షణ కోసం విద్యాసంస్థల్లో వీటిని వాడేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. వీటితో పాటు మరిన్ని స్థానిక భాషలైన షినా (డార్డిక్), బ్రోక్స్కాట్ (డార్డిక్), బాల్టీ, లద్దాఖీని అభివృద్ధి చేయాలని చెప్పింది.

ఆర్టికల్? 370 రద్దు తర్వాత

2019లో జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్-370ని రద్దు చేసిన తర్వాత రాష్ట్రాన్ని రెండు భాగాలుగా విభజించారు. జమ్మూ కశ్మీర్, లద్దాఖ్‌లు కేంద్ర పాలిత ప్రాంతాలుగా ఏర్పడ్డాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం లద్దాఖ్?లో 2,74,289 మంది ఉండగా, అందులో 80శాతం మంది గిరిజనులు ఉన్నారు. ఈ క్రమంలోనే తమ భాష, సంస్కృతి, హక్కుల పరిరక్షణ కోసం స్థానికంగా నిరసనలు జరుగుతున్న నేపథ్యంలో స్థానికులతో కేంద్ర హోం శాఖ అధికారులు సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలోనే స్థానికుల ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. అంతకుముందు లద్దాఖ్ ప్రజల స్థానికత నిర్ధరణకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని జనవరి 2023లో ఏర్పాటు చేసింది కేంద్రం. ఈ బృందం వివిధ ప్రాంతాల్లో పర్యటించి వారి సమస్యలను తెలుసుకొని ఆమోదయోగ్యమైన పరిష్కారానికి కృషి చేసింది. మరోవైపు ఇవే డిమాండ్లపై పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ కూడా అక్టోబర్ 2024లో దిల్లీలో నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు.

21 లక్షల ఖాతాలకు నో ఆధార్ లింకేజీ



- ఆదిలాబాద్ జిల్లాలో 5.82 లక్షలు పట్టించుకోని బ్యాంకులు

టి మీడియా, జూన్ 3హైదరాబాద్ బ్యూరో : ప్రతీ బ్యాంకు ఖాతాకు ఖాతాదారుడి ఆధార్ సంఖ్యను తప్పనిసరిగా అనుసంధానం చేయాలని కేంద్ర ప్రభుత్వం ఎప్పుడో ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయాన్ని మాత్రం కొన్ని బ్యాంకులు పట్టించుకోవడం లేదు. సంక్షేమ పథకాల సొమ్మును జన్‌ధన్ ఖాతాలకు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డీబీటీ) విధానంలో జమ చేస్తున్నారు. రాష్ట్రంలో 21,24,728 జన్‌ధన్ ఖాతాలకు ఆధార్ అనుసంధానం కాకపోవడంతో బోగస్ ఖాతాలను ఎవరూ గుర్తించలేకున్నారు. ఖాతాదారులకు ఇతర బ్యాంకుల్లో ఉన్న అకౌంట్లను గుర్తించడం సైతం కష్టంగా మారుతుంది. అందుకే వెంటనే అనుసంధానం పూర్తి చేయాలని నిరుడు రాష్ట్రస్థాయి

మిగతా 3లో..

కాళేశ్వరం' నివేదికలపై కదలిక

- చర్యలకు సిద్ధమవుతున్న సర్కార్
- నిపుణుల కమిటీ, విజిలెన్స్ విభాగం నివేదికల పరిశీలన



టి మీడియా, జూన్ 3హైదరాబాద్ బ్యూరో: మేడిగడ్డ సహా కాళేశ్వరం ఆనకట్టలకు సంబంధించి తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఎన్డీఎస్?ఏ నిపుణుల కమిటీ సహా విజిలెన్స్ విభాగం ఇచ్చిన నివేదికలు, వాటి ఆధారంగా తీసుకోవాల్సిన చర్యలపై జూన్? 5న జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నారు. ఇందుకోసం నీటి పారుదల శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిద్ధం చేస్తోన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తదుపరి కార్యాచరణకు సిద్ధమవుతోంది. బ్యారేజీల్లోని లోపాలు, చేయాల్సిన పరీక్షలు, తీసుకోవాల్సిన చర్యలపై జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణుల కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి తుది నివేదిక ఇచ్చింది. అందులో పలు అంశాలను పేర్కొన్నారు. మూడు బ్యారేజీలకు వివిధ పరీక్షలు చేయాలని సూచించారు. ఆ పరీక్షలు చేసి లోపాలు, కారణాలపై ఒక అవగాహనకు వచ్చిన తర్వాత, అందుకు అనుగుణంగా మరమ్మతులు చేపట్టాల్సి ఉంటుంది. ఎల్ అండ్ టీ, ఆఫ్కాన్స్ సంస్థల అభ్యంతరాలు : ఎన్డీఎస్?ఏ నివేదికపై కార్యాచరణ కోసం సంబంధిత ఇంజినీర్ల నుంచి అభిప్రాయాలు కూడా కోరారు. ఆనకట్టల నిర్మాణ సంస్థల నుంచి కూడా పరీక్షలు, వాటికి సంబంధించి వివరాలు కోరింది. ఎన్డీఎస్?ఏ నివేదికపై అభిప్రాయాలు తెలుపుతూ నీటి పారుదల శాఖకు లేఖలు రాసిన ఎల్ అండ్ టీ, ఆఫ్కాన్స్ సంస్థలు తమ అభ్యంతరాలను తెలిపాయి. నివేదికలోని కొన్ని అంశాలకు పొంతన లేదని, నాణ్యతకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు అందించినట్లు పేర్కొన్నాయి. వాటిని పరిగణలోకి తీసుకోవాలని నీటి పారుదల శాఖను కోరడంతో పాటు ఎన్డీఎస్?ఏ నివేదికను అప్?డేట్ చేయాలని కోరాయి. బ్యారేజీలకు ఎన్డీఎస్?ఏ సూచించిన పరీక్షలు, వాటికి అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలపై ఒక కమిటీని వేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. కేంద్ర జలసంఘం మాజీ ఛైర్మన్ ఏబీ పాండ్య నేతృత్వంలో కమిటీ ప్రతిపాదించారు. సంబంధిత ఉత్తర్వులు ఇంకా వెలువడలేదు.

మంత్రుల భేటీలో విస్తృత చర్చ

కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై ఆదివారం ముఖ్యమంత్రి, మంత్రుల సమక్షంలో విస్తృత చర్చ జరిగింది. తదుపరి ఎలా ముందుకెళ్లాలన్న విషయమై సుధీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది. గ్రౌటింగ్ చేయడం వల్ల లోపాలు, వైఫల్యాలకు సంబంధించి పూర్తి అవగాహన వచ్చే అవకాశం లేదని ఎన్డీఎస్?ఏ తన నివేదికలో పేర్కొన్న అంశాలపైనా మంత్రుల సమావేశంలో ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. అసలు గ్రౌటింగ్ ఎందుకు చేశారు? ఎవరు నిర్ణయం తీసుకున్నారని కొందరు అడిగినట్లు తెలిసింది. ఇదే సమయంలో విజిలెన్స్ నివేదిక కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం. మేడిగడ్డ ఆనకట్టకు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన 17 మంది ఇంజనీర్లపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ కమిషన్ మార్చిలో ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. అందులో క్షేత్రస్థాయి ఇంజనీర్లు మొదలు ఇంజనీర్ ఇన్ చీఫ్‌ల వరకు ఉన్నారు.

అధికారులపై చర్యలు : 33 మంది ఇంజనీర్లపై పెనాల్టీ విధించాలని సిఫారసు చేసింది. అప్పటి ఆర్థిక, నీటిపారుదల శాఖల అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీపై కూడా క్రిమినల్ చర్యలు చేపట్టాలన్న విజిలెన్స్ ఏడో బ్లాక్ పునరుద్ధరణకు అయ్యే వ్యయాన్ని కూడా రాబట్టాలని తెలిపింది. విజిలెన్స్ సిఫార్సులపై కూడా మంత్రులు చర్చించినట్లు తెలిసింది.

పవర్ పాయింట్ ప్రజెంటేషన్

కాళేశ్వరానికి సంబంధించిన అన్ని అంశాలపై మంత్రివర్గంలో పూర్తి స్థాయిలో చర్చించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు సమాచారం. గురువారం జరగనున్న కేబినెట్ భేటీలో చర్చకు రానుంది. ఇందుకోసం సంపూర్ణ నివేదిక సిద్ధం చేయాలని నీటిపారుదల శాఖను ఆదేశించారు. ఇందుకు సంబంధించి నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, సంబంధిత ఇంజనీర్లతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. అన్ని అంశాల ఆధారంగా మంత్రివర్గ సమావేశం కోసం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిద్ధం చేస్తున్నారు. కేబినెట్‌లో చర్చించి తదుపరి కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎలా ముందుకెళ్లాలన్న విషయంపై నిర్ణయం తీసుకోనున్నారు.

కలెక్టరేట్‌లో అమరవీరుల స్థూపం

● జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు గట్టు యాదవ్

టీ మీడియా, జూన్ 3, వనపర్తి బ్యూరో :

అమరవీరుల స్థూపం కలెక్టరేట్ సముదాయం ముందు పార్కులో ఏర్పాటు చేయాలి.లేని రోడ్డులో కానీ జయశంకర్ విగ్రహం ఎట్లా పెడతారు అని గట్టు యాదవ్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు అన్నారు.వాల్మీకి సోదరులకు కేటాయించిన వివాదస్పద స్థలములో ఆదరాబాదరాగా స్థూపానికి స్థలం కేటాయించడం ఎమ్మెల్యే అవగాహన రాహిత్యానికి, అమరులను అవమానిం చేందుకే అని గట్టు యాదవ్ మండిపడ్డారు.మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గతములో అమరవీరుల ఏకశిలా స్థూపం కలెక్టరేట్ ముందు గల పార్కులో ఏర్పాటు చేయాలని నిర్ణయించారని అంతలోని ఎన్నికలు రావడం వల్ల వీలుకాలేదు అని అన్నారు. కె.సి.ఆర్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చి హైదరాబాద్ నడిబొడ్డులో సెక్రటేరియట్ ఎదురుగా స్థూపం నిర్మించారని అదేవిధంగా ఉద్యమ సమయములో గన్ పార్క్ నందు అమరవీరుల స్థూపం నిర్మించారని గుర్తు చేశారు.వాల్మీకి సోదరులకు మున్సిపల్ తీర్మానంతో కేటాయించిన స్థలములో స్థూపాన్ని నిర్మించడం వల్ల కుల సంఘాలకు చిచ్చు పెట్టినవారవుతారని అన్నారు. నిర్ణయం మార్చుకొని అందరికీ అనువైన కలెక్టరేట్ సముదాయం ముందు పార్కులో ఏర్పాటు చేయాలి అని గట్టు యాదవ్ డిమాండ్ చేశారు.జయశంకర్ విగ్రహం లేని రోడ్డులో పెడతామనడం హాస్యాస్పదం అని గట్టు ఎద్దేవా చేశారు.మాజీ మంత్రి బై పాస్ రోడ్డు ఏర్పాటు చేస్తే తమ అనుచరుల ప్రయోజనాల కోసం కుట్రపన్ని బై పాస్ రోడ్డు నిలిపివేసిన ఎమ్మెల్యే నేడు లేని రోడ్డు(కలెక్టరేట్ చౌరస్తా)లో జయశంకర్ సార్ విగ్రహం ఏర్పాటు చేస్తానడం విడ్డూరంగా ఉందని అన్నారు.

నకిలీలకు సన్మానమా...

నకిలీ ఉద్యమ కారులు,కాంగ్రెస్ కార్యకర్తలను ఏం.ఎల్.ఏ సన్మానించడం దురదృష్టకరం అని వేణు గోపాల్ మాజీ జె.ఏ.సి ఛైర్మెన్ అని అన్నారుమా స్థల రక్షణకు వాల్మీకి సంఘాలు పోరాడతాయి.విజయ్ కుమార్ మార్కు ఫెడ్ డైరెక్టర్,ఉంగ్లం. తిరుమల్ మాజీ కౌన్సిలర్.వాల్మీకుల ఆత్మగౌరవం కోసం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సంఘానికి వివేకనంద చౌరస్తాలో విశాలమైన స్థలం కేటాయించారని కొందరు ఉద్దేశ్య పూర్వకంగా చెప్పిన మాటలు విని ఎమ్మెల్యే నిర్ణయం తీసుకోవడాన్ని ఖండిస్తున్నామని అమరవీరుల స్థూపానికి మేము వ్యతిరేకం కాదు కానీ గౌరవప్రదమైన స్థానములో అత్యంత విలువలతో కలెక్టరేట్ సముదాయం ముందు పార్కులో ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు.ఈ సమావేశములో నాగన్న యాదవ్,నీలస్వామి, జోహెబ్ హుస్సేన్,చిట్యాల.రాము, తోట.శ్రీను, తిరుపతియ్య పాల్గొన్నారు.

జర్నలిస్టులకు దక్కింది/దక్కేది ఏముంది అక్కో..?

ఇళ్ల స్థలాలు రాక పాయె...
ఇందిరమ్మ ఇళ్ళు దిక్కు లేకపాయె..?
రేషన్ కార్డులు ఇవ్వరాయే..?
ఇస్తామన్న యువవికాసం జాబితాలో పేరు ఎమయి పాయె..?
స్కూళ్ళు తెరుస్తున్నారు..కనీసం విద్యాహక్కు చట్టం సీట్లు అయినా విలేకర్ల పిల్లల కు దిక్కులేదాయే..?
విలేకరులు ఎవరో తేలదాయే..అక్రీడెషన్ ఇవ్వరాయే..?
హాస్పటల్ కి పోతే హెల్త్ కార్డు నడవ దాయే..?
అసాంఘిక శక్తులు జర్నలిజం ముసుగు వెసుకునీ బ్రోకరిజం చేస్తున్నారాయే..?
ప్రెస్ కార్డు పెట్టు కొని గంజాయి వ్యాపారం చేసే స్థాయి కి వెళ్లి పోయారే...?
-పసలేని/నిబంధనలకు లోబడి లేని/కనీసం కార్యాలయం కనిపించని/అడ్రెస్ కూడా లేని పిడియఫ్‌లు /యూట్యూబ్‌లు పట్టు కొని ప్రింట్ మీడియా /ఛానల్ అంటున్నరే..?
-ఆర్ ఎన్ ఐ చట్టం రద్దు అయ్యి పి ఆర్ జి ఐ చట్టం వచ్చింది అని,డిజిటల్ వేరు,ఎలక్ట్రానిక్ వేరు,కేంద్ర ప్రభుత్వము లో రెండు వేర్వేరు శాఖలు ఉన్నాయి అన్న సంగతి కూడా తెలియని/ తెలిసిన నోరు మెదపని మే (త)దావులు ఉన్నారక్కో..?
-అధికారం లో ఉన్న వాడి ప్రక్కన చెరటం, జర్నలిస్ట్ ముసుగు వేసి ప్రవైట్ సైన్యం తయారు చేసి ప్రశ్నించినోడి మీదకి,పడని వాడిపైకి ఉసికొల్పు తున్నరక్కో..?
ఎముంది అక్కో జర్నలిస్ట్‌ని అని చెప్పుకొని మురవడం..?జరిగింది/జరుగుతోంది చూసి ఎదవడం మినఃఃః

వ్యాధులు వ్యాప్తి చెందకుండా పటిష్ట చర్యలు

● జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

టీ మీడియా,జూన్ 3,పెద్దపల్లిబ్యూరో :

రాబోయే రోజులలో జిల్లాలోని వరద పరిస్థితుల నిర్వహణకు, సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా, ప్రణాళిక బద్ధంగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వానాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణపై పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...రానున్న వర్షాకాలం దృష్ట్యా ముందస్తుగా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని,వానాకాలం ముగిసే వరకు గ్రామాలలో రెగ్యులర్ గా ఫాగింగ్ నిర్వహించాలని, ఫాగింగ్ యంత్రాల పనితీరు పరిశీలించాలని, గ్రామాలలో అంతర్గత రోడ్లలో కూడా ఫాగింగ్ చేయాలని, ఎట్టి పరిస్థితిలోనూ నిర్లక్ష్యం చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారించవచ్చని, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని,గ్రామాలలో ఇండ్లను తనిఖీ చేస్తూ, నీటి నిల్వ నివారణకు, తడి చెత్త పొడి చెత్త వేరువేరు చేసి అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా లోతట్టు ప్రాంతాలను గుర్తించి అక్కడ నీరు నిల్వ ఉండకుండా నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.నీరు నిల్వ ఉండటం వల్ల డెంగ్యూ మలేరియా అటువంటి వ్యాధులను వ్యాప్తి చెంది దోమలు అధికం అవుతాయని,వీటి నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.జిల్లాలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ నాన్ రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాల పరిసర ప్రాంతాల్లోని పిచ్చి మొక్కలను పూర్తి స్థాయిలో తొలగించాలని,పాములు ఎక్కడ ఉండకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని,హాస్టల్స్ పరిధిలో ఎక్కడ దోమల బెడద ఉండకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.చిన్న నీటిపారుదల రంగం పరిధిలో ఉన్న చెరువులు, కుంట లలో ప్రస్తుత నీటి నిల్వలు,వరద ను ఎప్పటికప్పుడు అంచనా వేయాలని, చెరువు కట్టల పటిష్టతను పరీక్షించి అధికారులు నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వహణకు సంబంధించి సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలని,లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైన పరిస్థితులలో సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సన్నద్ధంగా ఉండాలని,పునరవాస కేంద్రాలను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరా సజావుగా అందేలా చర్యలు తీసుకోవాలని, పైపు లీకేజీ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.గ్రామాలలో రోడ్లపై ఉన్న గుంతలను మట్టితో పూడ్చి వేయాలని అన్నారు.హాస్టల్స్ లలో సెప్టిక్ ట్యాంక్ ఓవర్ ఫ్లో కాకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్,డిపిఓ వీర బుచ్చయ్య,డిఆర్డి ఓ కాలిందిని,ఈఈ పిఆర్ గిరీష్ బాబు,పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య,పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సైక్లింగ్ ఆరోగ్యకరమైన రవాణా మార్గం

● ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

టీ మీడియా, జూన్ 3, మేడ్చల్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో ప్రపంచ బైసైకిల్ దినోత్సవం సందర్భంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయం ఆవరణలో సైక్లింగ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ సైకిల్ దినోత్సవం అనేది ఏ లక్షణంతో సంబంధం లేకుండా అందరూ ప్రజలు ఆనందించాల్సిన ప్రత్యేక రోజు. మానవ పురోగతి మరియు పురోగతికి చిహ్నంగా సైకిల్ "సహనం, పరస్పర అవగాహన గౌరవాన్ని ప్రోత్సహిస్తుంది మరియు సామాజిక సమ్మిళితత్వాన్ని మరియు శాంతి సంస్కృతిని సులభతరం చేస్తుందన్నారు. స్థిరమైన రవాణాకు చిహ్నం మరియు స్థిరమైన వినియోగం మరియు ఉత్పత్తిని ప్రోత్సహించడానికి సానుకూల సందేశాన్ని అందిస్తుంది మరియు వాతావరణ పై సానుకూల ప్రభావాన్ని చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కోలుకుల జగన్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మరియు హైదరాబాద్ సైక్లింగ్ గ్రూప్ మెంబర్స్ భీమ్ సింగ్, గడిలా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టు చీర కార్యక్రమంలో పాల్గొన్న ఆదిత్య రెడ్డి

టీ మీడియా, జూన్ 3, వనపర్తి బ్యూరో :



పెబ్బేరు మండలం పెంచకలపాడు గ్రామానికి చెందిన కేశన్న నాయిని రాజశేఖర్ ఆహ్వానం మేరకు తన కూతురి స్నేహ పుట్టు చీర కార్యక్రమానికి పాల్గొని చిన్నారి స్నేహను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు, జనుంపల్లి మహేశ్వర్ రెడ్డి, సాయి రెడ్డి,సుగురు మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్, వనపర్తి జిల్లా సోషల్ మీడియా చైర్మన్ దేవన్న యాదవ్, పాతపల్లి చంద్రశేఖర్, పి అనిల్, జక్కుల సురేష్,ఆజన్న, ఆంజనేయులు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్లను అందజేసిన శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి

టీ మీడియా, జూన్ 3,మంచిర్యాల బ్యూరో:

మంచిర్యాల జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెన్నూర్ మండలానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను చెన్నూర్ శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ఇళ్ల కల ప్రతిపేదకుటుంబానికి ఉండే గొప్ప కల. అందులో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగామేముకట్టుబడిగాపనిచేస్తున్నాం. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలి, అందుకే వీలైనంత త్వరగా ప్రొసీడింగ్స్ అందజేస్తున్నాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి, ఎంపీడీవో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

దేవతల విగ్రహాల ఊరేగింపులో ఎమ్మెల్యే

టీ మీడియా ,జూన్ 3, ఆత్మకూర్ :

వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలంలోని నేడు రేపు తారీఖు నాడు ఆత్మకూరులో పోచమ్మ కర్రెమ్మ కోట్ల మైసమ్మ భూ లక్ష్మమ్మ కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన జరుగును. అదేవిధంగా ఆత్మకూరులో ఐదు బొడ్రాలు ప్రతిష్టాపన జరుగును. గ్రామ దేవత లాంటి గ్రామ రక్షణ కొరకు గ్రామ ప్రజల సంక్షేమం కొరకు గ్రామ ప్రజల ఆరోగ్యం కొరకు గ్రామదేవతలు ప్రజలను కాపాడుతూ ఉంటాయి. ఆత్మకూరు సంస్థానంలో ప్రతి ఏటా గ్రామ దేవత ఉత్సవాలు జరుపబడుతున్నాయి అనంతరం ప్రజలు గ్రామదేవతల్ని జరుపుకపోవడం వల్ల ఊరికి అరిష్టమని మళ్లీ ఆత్మకూరు ప్రజల ఆరోగ్యంతో అభివృద్ధి పదం లో సంక్షేమంలో ముందడుగు వేయాలని నిర్ణయించుకొని గ్రామదేవతల విగ్రహ ప్రతిష్టాలు బొడ్రాల పండుగ జరుపబడుతుంది. గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు వారి ఇంటిని శుద్ధి చేసుకుని గ్రామదేవతల విగ్రహ ఊరేగింపు లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, బాలల హక్కుల సంఘం చైర్మన్ సీతా దయాకర్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు నాగరాజుగౌడ్, పెద్దమ్మ గుడి ఆలయ కమిటీ సభ్యులు, ఆత్మకూరు పట్టణ మహిళలు పెద్దలు యువకులు విగ్రహ ఊరేగింపులో పాల్గొన్నారు.

వస్త్ర ప్రపంచానికి చిరునామాగా వస్త్ర విహార్

● ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

టీ మీడియా, జూన్ 3, మేడ్చల్ :

సోమవారం సాయంత్రం చింతల్ మెయిన్ రోడ్ గణేష్ నగర్ బస్టాప్ వద్ద కార్తీక్ రెడ్డి, మనోహర్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "వస్త్ర విహార్" క్లాత్ స్టోర్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ మహిళా మణులను ఆకట్టుకునేలా నూతన వస్త్ర డిజైన్లతో వస్త్ర ప్రపంచానికి చిరునామాగా "వస్త్ర విహార్" పేరు గడించాలి.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, నాయకులు బండారు వర ప్రసాద్, శ్రీశైలం యాదవ్, కార్తీక్ గౌడ్, బాలు నేత, సతీష్ గట్టోజీ, దేగ రాము, సామ్రాట్, శ్రీను, పంగ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ నికలిసిన అంజయ్య నగర్ కార్యవర్గం సభ్యులు

టీ మీడియా, జూన్ 3, మేడ్చల్ :

జగద్గిరిగుట్ట 126 డివిజన్ అంజయ్య నగర్ సి బ్లాక్ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గం సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ అంజయ్య నగర్ సి బ్లాక్ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులకు ముందుగా నా శుభాకాంక్షలు. కాలనీ అభివృద్ధి, ప్రజా సంక్షేమం విషయంలో సంక్షేమ సంఘం సభ్యులు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు మధ్య వారధిగా ఉండాలన్నారు. మీరు గెలిపించిన మీ నాయకుడిగా కాలనీ అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు ఎత్తరి మారయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కె.బాబు, నాగరాజు, వెంకటయ్య, లాలయ్య, రాజ శేఖర్, రమేష్, సోమేష్, అంజయ్య నగర్ సీ బ్లాక్ నూతన అధ్యక్షులు ఏ.గురవయ్య, ఉపాధ్యక్షులు ఎం.పాండు, ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్, కోశాధికారి అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి ముగ్గురు యువకులు మృతి

● కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తల్లిదండ్రులు

టీ మీడియా, జూన్ 3,నిజాంసాగర్:

కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ బ్యాక్‌వాటర్‌లో ముగ్గురు యువకులు గల్లంతైన ఘటన చివరకు విషాదాంతమైంది. క్రికెట్ ఆడాక సరదాగా ఈత కొట్టేందుకు వెళ్లి మృతదేహాలుగా బయటికొచ్చారు. వీరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ముగ్గురూ నవయవ్వన యువకులు కావడం, ఎదిగొచ్చిన బిడ్డలు విగతజీవులుగా మారడం చూసి కన్నవారు కన్నీరుమున్నీరవుతున్నారు. ఎంతో భవిష్యత్తున్న యువకులు మృతి చెందడంతో వారి గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సరదాగా ఈత కొట్టెందుకు నిజాంసాగర్ బ్యాక్‌వాటర్‌లోకి దిగి ముగ్గురు యువకులు విగతజీవులుగా మారారు. సోమవారం సాయంత్రం సోమార్‌పేటకు చెందిన హర్షవర్ధన్, ఎల్లారెడ్డి వాసి మధుకర్, తిమ్మారెడ్డికి చెందిన నవీన్ కొంతమంది యువకులతో కలిసి బ్యాక్‌వాటర్ సమీపంలో రెండు గంటల పాటు క్రికెట్ ఆడారు. అనంతరం వారి గ్రామాలకు వెళ్తున్న క్రమంలో పిప్రియాల్ వద్ద ఈత కొట్టేందుకు బ్యాక్‌వాటర్‌లోకి దిగారు. మిగతా యువకులు ఈ ముగ్గురిని చూస్తూ గట్టుపై ఉన్నారు. కొద్దిసేపటికి మరింత లోపలికి వెళ్లిన యువకులు నీటిలో మునిగి గల్లంతయ్యారు. వారిని గమనించిన స్నేహితులు గ్రామస్థులు, పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు.రాత్రి గాలింపు చర్యలకు ఆటంకం ఏర్పడగా మంగళవారం తెల్లవారుజాము నుంచి సహాయక చర్యలు ముమ్మరం చేశారు. గాలింపు చర్యల్లో ఉదయం మధుకర్ మృతదేహం లభ్యంకాగా మధ్యాహ్నం మరో ఇద్దరి మృతదేహాలను గజ ఈతగాళ్లు వెలికితీశారు. లభ్యమైన మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కన్నబిడ్డలు విగతజీవులుగా మారడం చూసి తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు. మంచి భవిష్యత్తున్న యువకులు ప్రాణాలు కోల్పోవడంతో వారి గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.సోమవారం గల్లంతయిన వారిని వెలికి తీయడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారని స్థానికులు ఆరోపించారు. సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికి తీశామని పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని వెల్లడించారు. నిజాంసాగర్ పరివాహక ప్రాంతాల్లో భవిష్యత్తులో ఇలాంటి ఘటన జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జిల్లావాసులు కోరుతున్నారు.

ట్రాక్టర్ డ్రైవర్లు ,యజమానుల చేయూత

టీ మీడియా జూన్ 03:ఎండపల్లి,

మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన ఆరెల్లి ఆకాశ్,ఇటీవల క్యాన్సర్ వ్యాధితో మృతి చెందగా వారి కుటుంబం విదిన పడింది మృతుడు పేద కుటుంబం, మృతునికి భార్య,ఇద్దరు చిన్నపిల్లలు కూతుర్లు వున్నారు వారి కుటుంబ పోషణకు ఇబ్బందికరంగా ఉండగా వారి ఆర్థిక పరిస్థితి ని అర్థం చేసుకొని మృతుని కుటుంబానికి ట్రాక్టర్ డ్రైవర్ లు,యజమానులు మంగళవారం 50,000వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి మనవత్వం చాటుకున్నారు. కార్యక్రమం లొ ట్రాక్టర్ డ్రైవర్ లు యాజమానులు పాల్గొన్నారు.

నేడే ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

టీ మీడియా జూన్ 3 ఆత్మకూర్

ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం,తేదీ 4,.06.2025 బుధవారం రోజున గవర్నమెంట్ సివిల్ హాస్పిటల్ ఆత్మకూర్ నందు కందూరు రామ్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ హాస్పిటల్ ఆత్మకూర్ బుధవారం రోజున ఉదయం 9.00 నుండి 12.00 గంటల వరకు 50 సంవత్సరాల పైబడి దృష్టి మందలించి క్యాటరక్టు (మోతి బిందు)లతో బాధపడే వారిని గుర్తించి అవసరమైన వారికి ఉచిత కంటి ఆపరేషన్ (ఐ ఓ ఎల్)చేసి ఉచిత రవాణా ,భోజనం కల్పించి వాహనం సమకూర్చి తీసుకు వెళ్లి ఆపరేషన్ చేసి తిరిగి 6.6.2025 శుక్రవారం రోజున మళ్ళీ క్యాంప్నలం దగ్గర విడిచి పెట్టడం జరుగుతుందిఈ అవకాశం ఆత్మకూరు అమరచింత ,నర్వ, , మదనపురం మండలం, పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకొమ్మని ఆశ,అంగన్వాడీ,ఆరోగ్య సిబ్బంది తెలిపి తరలించి

కింది వాటిలో ఏదో ఒకటి డాక్యుమెంట్

1.ఆధార్ కార్డ్2.రేషన్ కార్డు3.ఓటర్ కార్డ్4.ఫోన్/సెల్ నెంబర్,మెడికల్ ఆఫీసర్ప్రాథమిక ఆరోగ్యకేంద్రం తిప్పడంపల్లి తెలిపారు.

ఆయుష్మాన్ కార్డులు పంపిణీ

టీ మీడియా,జూన్ 3, గోదావరిఖని :

పారిశుద్ధ్య సిబ్బంది సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),కమిషనర్ (ఎఫ్ ఎ సి) జె.అరుణ శ్రీ అన్నారు.వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా,మంగళవారం ఎన్ టి పి సి మిలీనియం హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగంలో డ్రెయిన్ క్లీనర్ లుగా గా పని చేస్తున్న 18 మందికి ఆయుష్మాన్ హెల్త్ కార్డులను ఆమె పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ...రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా వచ్చే రూ 10 లక్షల రూపాయలకు అదనంగా,ఆయుష్మాన్ హెల్త్ కార్డ్ ద్వారా మరో ఐదు లక్షల వరకు నగదు రహిత వైద్య సేవలు అందుకోవచ్చని తెలిపారు.త్వరలోనే మరికొంత మంది డ్రెయిన్ క్లీనర్లకు కూడా ఈ కార్డు అందజేయడం జరుగుతుందని తెలిపారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ,ప్రైవేటు వైద్య సంస్థల సహకారంతో పారిశుద్ధ్య కార్మికుల కొరకు వైద్య శిబిరాలు కూడా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి,ఇ.ఇ రామన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్,సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , కుమార స్వామి,కిరణ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్,ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆరోగ్య శిబిరాన్ని ప్రాంభించిన డిఎంహెచ్ఓ

టీ మీడియా,జూన్ 3,పెద్దపల్లిబ్యూరో :

చందాపల్లి బస్తీ దవాఖానా యందు సమగ్ర ఆరోగ్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ జి.అన్నా ప్రసన్న కుమారి ప్రారంభించారు.ఈ ఆరోగ్య శిబిరాలు రోజుకు ఒక గ్రామము లేదా అర్బన్ వార్డు యందు 100 రోజుల వరకు నిర్వహించడం జరుగుతుంది.మంగళవారం జరిగిన సమగ్ర ఆరోగ్య శిబిరంలో 83 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.వీరికి వివిధ ఆరోగ్య పరీక్షలు అనగా డయాబెటిస్, బి.పి., హిమోగ్లోబిన్,ర్యాండమ్ బ్లడ్ శాంపిల్ పరీక్షలు, క్షయ వ్యాది నిర్ధారణకు స్పూటమ్ పరీక్షలు,ఎక్స్ రే కూడా నిర్వహించారు. వీటితో పాటు పురుషులు, స్త్రీలకు సోకే జననేంద్రియాల అంటువ్యాదులు, తెల్లబట్ట అయ్యేవారికి కూడా పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ఆరోగ్య పరమైన జాగ్రత్తలు తెలియ జేశారు.ఈ కార్యక్రమములో డా. కె.వి. సుధాకర్ రెడ్డి, ప్రోగ్రామ్ అదికారి (ఎన్.టి.ఇ.పి.),డా.శ్రవణ్ కుమార్,ఆరోగ్య అధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాగినేడు,డా.స్వరూప కిరణ్, స్థానిక వైద్యాధికారి, శంకర్ ఐ సి టి సి కౌన్సిలర్, ల్యాబ్ టెక్నీషియన్లు, ఇతర సిబ్బంది,ఎన్జీవోస్ పాల్గొన్నారు.

ప్రణాళిక బద్ధంగా భూ సేకరణ ప్రక్రియ

● జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష..

టీ మీడియా,జూన్ 3,పెద్దపల్లి బ్యూరో :

మంథని పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులకు అవసరమైన భూమిని ప్రణాళిక బద్ధంగా సేకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని ప్రాంతంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు అవసరమైన భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అంగులురు శివారు వద్ద మంథని లో రోడ్లు భవనాల శాఖ ద్వారా చేపట్టే శ్రీపాద మార్గ్ బైపాస్ రోడ్డు నిర్మాణానికి అనువైన భూములు, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న 70 ఎకరాల భూమి, మంథని పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు కోసం అనుకూలంగా ఉన్న భూమిని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...మంథని పట్టణంలో శ్రీపాద మార్గ్, బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి అనువైన భూమి రోడ్లు భవనాల శాఖ అధికారులు వెంటనే మార్కింగ్ చేయాలని, ఆర్%డ%బీ మార్కింగ్ ప్రకారం రెవెన్యూ అధికారులు ఎంజాయ్మెంట్ సర్వే చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.బైపాస్ రోడ్ నిర్మాణానికి ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేసేందుకు 10ఏ మినహాయింపు సాధించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.అంగులూరు శివారులో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న 70 ఎకరాలు సేకరణ కోసం ఎంజాయ్మెంట్ సర్వే ప్రారంభించాలని, పరిశ్రమల జోనల్ మేనేజర్ నుంచి మినహాయింపు తెచ్చుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.మంథని పట్టణంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలని కలెక్టర్ సర్వేయర్లకు తెలిపారు.అభివృద్ధి పనులకు సంబంధించి భూసేకరణ పనులను ప్రణాళిక బద్ధంగా ఎటువంటి ఇబ్బందులు రాకుండా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్,మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జూన్ 30 వరకు రేషన్ బియ్యం పంపిణీ

టీ మీడియా, జూన్ 3, వనపర్తి బ్యూరో :

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మూడు నెలల రేషన్ బియ్యంను ఒకేసారి ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. దీంతో జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యంను గత నెల 25న పౌరసరఫరాల శాఖ అలాట్మెంట్ చేసింది. వనపర్తి జిల్లా వ్యాప్తంగా 1,61,316 రేషన్ కార్డుల ద్వారా 5,58,334 లబ్దిదారులకు, 10,555.422 మెట్రిక్ టన్నుల బియ్యంను కేటాయించనైనది, ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం ఈ నెల 1 నుంచి 30వ తేదీ వరకు పంపిణీ జరగనుంది. రేషన్ షాప్ లకు ఎంఎల్ఎస్ పాయింట్ ల నుంచి బియ్యం చేరుతున్నాయి. రేషన్ షాప్ లో బియ్యం నిల్వ చేయుటకు తగిన స్థలం లేనందున, ప్రతి రెండు / మూడు రోజులకు ఒకసారి ఎంఎల్ఎస్ పాయింట్ ల నుంచి బియ్యం పంపిణి చేయుటకు తగు ఏర్పాట్లు చేయనైనది. గత నెల 25వ తేదీ వరకు మంజూరైన 1974 కొత్త రేషన్ కార్డులకు ఈ నెల నుంచి బియ్యం పంపిణీ జరగనుంది. కావున రేషన్ కార్డు దారులు ఎవరు కూడా ఆందోళన చెడకుండా తమ కోటా బియ్యం ఈ నెల ఆఖరు వరకు పొందగలరు.ముగింపు నిల్వ ఈపిఓఎస్ పరికరం నుండి తొలగక పోతున్నాయని రేషన్ షాప్ డీలర్లు ఆందోళన వద్దు ఈ నెల నుండి ఈపిఓఎస్ కు సంబంధించి కొత్త సాఫ్ట్ వేర్ అందుబాటులో వచ్చినందున, ఈ నెలలో కార్డుదారులకు పంపిణి చేసిన పరిమాణం ఈపిఓఎస్ పరికరం నుండి తొలగక పోవడంతో రేషన్ షాప్ డీలర్లు ఆందోళన చెందవద్దు, ఇట్టి కార్డుదారులకు పంపిణి చేసిన పరిమాణం నేరుగా ఈపిఓఎస్ అప్లికేషను నుండి తొలగిపోతున్నాయి, కావున రేషన్ షాప్ డీలర్లు విధిగా తమ దుకాణం తెరచి కార్డుదారులకు బియ్యం పంపిణి చేయగలరు అనిజిల్లా పౌర సరఫరా అధికారితెలిపారు.

21 లక్షల ఖాతాలకు నో ఆధార్ లింకేజీ

బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్బీసీ) సైతం ఆదేశించింది.ఇప్పటికీ ఒక ప్రధాన బ్యాంకులో 51 శాతం ఖాతాలకు ఆధార్ అనుసంధానం కాకపోవడం గమనార్హం. ఉదాహరణకు ఆదిలాబాద్ జిల్లాలో 5.82 లక్షల మంది పేదలకు జన్‌ధన్ ఖాతాలుంటే వీటిలో 1.33 లక్షల ఖాతాలకు, ఐటీ నగరంగా పేరుగాంచిన హైదరాబాద్‌లో 12.47 లక్షల జనధన్ ఖాతాలకు 1.60 లక్షల ఖాతాలకు ఆధార్ అనుసం